క్లుప్తంగా

కావమ్మ మారయ్యకు పూజలు

ఎన్పీకుంట: మండల కేంద్రానికి సమీపంలో కొత్తరోడ్డు వద్ద వెలిసిన కావమ్మ మారయ్య ఆలయంలో శనివారం రాత్రి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావమ్మ తిరునాల మహోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో పురవీధుల్లో ఊరేగించారు. ఆలయం వద్ద అమ్మ కథను బుర్ర కథ రూపంలో ప్రదర్శించారు. ఉత్సవాల్లో మూడవ రోజైన ఆదివారం రాత్రి అగ్నిగుండానికి ఉత్సవ నిర్వాహకులు భూమి పూజ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు కంకణాలు కట్టుకుని సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం చేస్తారు. వచ్చిన భక్తులకు గ్రామ సర్వేయర్లు అన్నదానం చేశారు.

చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి

కదిరి అర్బన్: పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు హాస్టల్‌లో అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో వార్డెన్ ప్రసన్న కుమారి, బార్ అసోషియేషన్ అధ్యక్షులు లింగాల లోకేశ్వరరెడ్డి, సీనియర్ న్యాయవాది నరసింహులు పాల్గొన్నారు.

10న ఉచిత వైద్యశిబిరం

చెన్నేకొత్తపల్లి: ఈనెల 10న ఓబుళంపల్లిలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం న్విహిస్తున్నట్లు సంస్థ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించనున్న వైద్యశిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు, మొబైల్ తెచ్చుకోవాలన్నారు.

ఘనంగా తలమర్లప్ప, అతకల్లాప్ప జల్దిపూజ


స్వాములను ఊరేగిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో ఆదివారం తలమర్లప్ప, అతకల్లాప్ప గార్ల జల్దిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వార్లను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

కళాకారులకు చీరల పంపిణీ

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని సుబ్బరావుపేట గ్రామంలో ఆదివారం 15 మంది జానపద కళాకారులకు ఆ సంఘం అధ్యక్షుడు, తెలుగు విశ్వవిద్యాలయం జానపద పరిశోధకుడు డాక్టర్ చిగిచెర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాచీన జానపద కళలు అంతరించిపోకుండా కళాకారులు వాటికి జీవం పోస్తున్నారన్నారు. అనంతరం కళాకారుల సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఇంజినీర్ మురళీ కృష్ణ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలను విస్తృతం చేయండి


రాధాకృష్ణకు సర్టిఫికెట్ అందిస్తున్న క్లబ్ గవర్నర్ రామచంద్ర ప్రకాష్‌రావు

ధర్మవరం అర్బన్: దేశ వ్యాప్తంగా లయన్స్‌క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తున్నామని ధర్మవరంలో కూడా మరింత సేవలను విస్తృతం చేయాలని లయన్స్‌క్లబ్ గవర్నర్ రామచంద్ర ప్రకాష్‌రావు సూచించారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ ధర్మవరం పర్యటనలో భాగంగా ఆదివారం లయన్స్ కంటి ఆసుపత్రికి విచ్చేశారు. స్థానిక లయన్స్‌క్లబ్ ప్రతినిధులతో గవర్నర్ పలు అంశాలు, సేవలపై చర్చించారు. లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకుడు పిట్టా వెంకటస్వామి సేవలను ప్రశంసించారు. క్లబ్ మాజీ అధ్యక్షుడు గోసే రాధాకృష్ణ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లయన్స్‌క్లబ్‌కు 1000 డాలర్లు విరాళంగా ఇచ్చిన సందర్భంగా ఆయనకు జ్ఞాపిక, సర్టిఫికెట్, బంగారు లయన్ డాలర్‌ను బహూకరించారు. ఎన్విరాన్‌మెంట్, డయాబెటిస్, క్యాన్సర్‌పై అవగాహన సదస్సు చేపట్టాలని గవర్నర్ సూచించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ క్యాబినెట్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి కృష్ణమూర్తి, అడిషనల్ కోశాధికారి చంద్రమోహన్, ధర్మవరం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చందా నాగరాజు, సభ్యులు శివప్రసాద్, కుల్లాయప్ప, గూడూరు వేణుగోపాల్, నరసింహులు, టీచర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి


తనకల్లు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

తనకల్లు: త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. స్థానిక పీవీకే ఫంక్షన్ హాల్‌లో తనకల్లుతో పాటు కొర్తికోట, కొక్కంటి, టీ.సదుం, బాలసముద్రం గ్రామ సచివాలయాల పరిధిలోని గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న గ్రాడ్యుయేట్స్ ఓటర్లను గుర్తించాలన్నారు. ప్రతి ఓటు ఎన్నికల్లో పోల్ అయ్యేలా చూడాలన్నారు. గ్రామాల్లో ఉన్న పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్ల పక్కన మొదటి ప్రాధాన్యత ఓటుగా ఒకటో నంబర్ వేయాలని సూచించారు. పార్టీ శ్రేణులు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మార్చి 18వ తేదీ నుంచి కొత్తగా ఎన్నికైన గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఇంటి యజమాని అనుమతితో డోర్లకు జగనన్న స్టిక్కర్లను అతికించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేని చంద్రబాబు తన ఎల్లో మీడియాలో తప్పుడు కథనాలను రాయిస్తూ రాక్షసానందాన్ని పొందుతున్నారని విమర్శించారు. 2024లో జరిగే ఎన్నికల్లోనూ చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అనంతరం ఓటరు జాబితాలను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు రామ్‌దేశాయ్, సచివాలయాల కన్వీనర్ హేమశేఖర్‌రెడ్డి, అగ్రీ బోర్డు చైర్మన్ కొండా మల్లికార్జున, సర్పంచులు సురేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులనాయుడు, భక్తవత్సలరెడ్డి, గణేష్‌రెడ్డి, చిదానందరెడ్డి, నీలకంఠారెడ్డి, బీఎస్ నిజాం, బాల్‌రెడ్డి, శ్రీకంఠారెడ్డి, రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, బాబాఫకృద్దీన్, సిద్దారెడ్డి, చిన్నపరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, శ్రీనివాసులు, రహంతుల్లా, ఇటుక వెంకటరమణ, తాహీర్, రెడ్డిపీరా, పూల శీనా, రాజశేఖర్‌రెడ్డి, ఖాజావలి, జబీవుల్లా, మహమ్మద్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులతో సమావేశం..

కదిరి టౌన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 10, 34 వార్డుల ప్రజా ప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించాలన్నారు. కులం మతం వర్గం పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఓటు ఏ విధంగా వేయాలో అవగాహన కల్పించారు. కదిరి కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి ఓటర్లను తీసుకువచ్చే బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

నల్లమాడ: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో ఆదివారం మండలంలోని యర్రవంకపల్లి, వేళ్లమద్ది, కొండక్రింద తండా, రెడ్డిపల్లి, వంకరకుంట గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేశారు. పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, మాజీ కన్వీనర్ పొరకల రామాంజనేయులు, వైస్ ఎంపీపీ కే.సూర్యనారాయణ, వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, నాయకులు నాగరాజునాయుడు, షంషీర్, షరీఫ్, బాబావలీ, డీలర్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తొలి ప్రాధాన్యత ఓటు వేయాలి

కదిరి అర్బన్: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ నాయకుడు, పట్టణాధ్యక్షుడు కేఎస్ బాహాద్దీన్ పట్టణంలోని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆర్అండ్‌బీ బంగ్లా, బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్స్, ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్లను కలిశారు. వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 98.4 శాతం అమలు చేశారని తెలిపారు.

గాండ్లపెంటలో..

గాండ్లపెంట: వైఎస్సార్‌సీపీ బలపరిచిన పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి వెన్నపూసకు మద్దతుగా ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు మమ్మర ప్రచారం నిర్వహించారు. మండలంలోని గాండ్లపెంట, వద్దిరెడ్డిపల్లి గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జగన్మోహన్, కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, సచివాలయాల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి

తాడిమర్రి: వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కునుకుంట్ల, రామాపురం గ్రామాలలో ఆదివారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన చూసి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్ సాయినాథ్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, వడ్డి లింగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

విస్తృతంగా ప్రచారం

పుట్టపర్తి: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఆదివారం బుక్కపట్నంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి తదితరులు ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, బుక్కపట్నం సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, నాయకులు పెనుజూరి మహేశ్, ఎంపీటీసీ హర్షవర్ధన్‌రెడ్డి, ఎల్ఐసీ చంద్ర, పతంజలి, నాగభూషణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వెన్నపూసకే మొదటి ప్రాధాన్యత ఓటు

కనగానపల్లి: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో వెన్నపూస రవీంద్రారెడ్డి తరఫున నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బ్యాలెట్ నమూనా పత్రాలను ఓటర్లకు అందజేసి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు డైరెక్టర్ ప్రభాకర్, పాపన్న, రామకృష్ణ, అశోక్, పోతలయ్య, గోపాల్, హరి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతివ్వండి

చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్‌సీపీ తరుపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలపించాలని ఎంపీపీ అంజలి జెడ్పీటీసీ గోవిందరెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం బసంపల్లి, కనుముక్కల, నరసింగరాయునిపల్లి, చిన్నపరెడ్డిపల్లి, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు డోలా రామచంద్రారెడ్డి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, సర్పంచ్‌లు జయరామిరెడ్డి, నారాయణ స్వామి, ఎంపీటీసీలు పవన్ కుమార్ రెడ్డి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.


గాండ్లపెంటలో ఎమ్మెల్సీ ఎన్నికల కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


తాడిమర్రి: కునుకుంట్లలో జోరుగా ప్రచారం


కనగానపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బుక్కపట్నంలో ఓట్లు అభ్యర్థిస్తున్న దృశ్యం

వక్ఫ్‌బోర్డు అభివృద్ధికి కృషి


ఎమ్మెల్యే సిద్దారెడ్డిని సన్మానిస్తున్న జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ నూరుల్లా

కదిరి అర్బన్: సత్యసాయి జిల్లాకు నూతనంగా నియమించిన వక్ఫ్‌బోర్డు చైర్మన్ మొగల్ నూరుల్లా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సిద్దారెడ్డి తనపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తానన్నారు. అలాగే వక్ఫ్‌బోర్డు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంఎస్ ఫయాజ్ నాయకుడు ఎహసాన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ


స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న కమిటీ సభ్యులు

రొళ్ల: మండల కేంద్రంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఘనంగా అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేకువజామున నుంచే సుప్రభాత సేవతో స్వామి వారి మూల విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవి సమేతంగా నరసింహస్వామి మూల విగ్రహాన్ని వెండి, బంగారు ఆభరణాలతో పాటు పూలతో విశేషంగా అలంకరణ చేసి మహా మంగళారతి ఇచ్చారు. ఉత్సవ విగ్రహాలతో ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదక్షిణ చేశారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు తొలిరోజు ప్రారంభం కావడంతో పట్టణ వాసులు, చుట్టు పక్కల గ్రామాలతో పాటు కర్ణాటక ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదం అందజేశారు.

నేడు కల్యాణోత్సవం

రొళ్ల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు తెలిపారు.

రామ్మోహన్‌రావు ఆశయాలు కొనసాగిద్దాం


పుట్టపర్తిటౌన్: రామ్మోహన్‌రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్ఎంయూ నాయకులు

పుట్టపర్తి టౌన్: నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకుడు రామ్మోహన్‌రావు ఆశయాలు కొనసాగిద్దామని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో రామ్మోహన్‌రావ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. కార్మిక సంక్షేమానికి రామ్మోహన్‌రావు ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో జోనల్‌సెక్రటరీ శ్రీరాంనాయక్, రీజనల్ నాయకులు షబ్బీర్, రవితేజా, నారాయణ, గయాజ్, నూర్ మహమ్మద్, ఈశ్వరప్ప, శివారెడ్డి, బాబుప్రసాద్, శివశంకర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

కదిరి అర్బన్: నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కదిరి డిపో అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్, అసిస్టెంట్ డిపో క్లర్క్ ఎన్‌వీ రమణను ఆ సంఘం నాయకులు ఆదివారం డిపోలో సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తమపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేరుస్తామని నూతన ఉపాధ్యక్షులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అశ్వర్థామయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఉత్తన్న, ఓబులేసు, నారాయణస్వామి, జీవ్లానాయక్, బైరిసెట్టి, రమేష్‌బాబు పాల్గొన్నారు.

నివాళి..

ఆర్టీసీ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకున్న ఏకైక వ్యక్తి రామ్మోహన్‌రావు అని పలువురు ఆర్టీసీ ఉద్యోగులు పేర్కొన్నారు. ఆదివారం డిపోలో రామ్మోహన్‌రావు వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1972లో ఎన్ఎంయూను ఏర్పాటు చేసి ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడ్డారని తెలిపారు.

ధర్మవరం అర్బన్: నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) వ్యవస్థాపకుడు రామ్మోహన్ రావు వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రామ్మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రామ్మోహన్ 38 సంవత్సరాలు ఎన్ఎంయూ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఏకైక నాయకుడన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ రీజనల్ చైర్మన్ ముత్యాలప్ప, జిల్లా కార్యదర్శి షబ్బీర్, డిపో అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి మధుసూదన్, సీనియర్ నాయకులు నాగేశ్వర్, జేఎస్ రాయుడు, దుర్గాప్రసాద్, ఉత్తన్న, గ్యారేజ్ అధ్యక్షుడు డీఆర్ కుమార్, కార్యదర్శి హరికృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా అచ్చామియా ఉరుసు


ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓడీ చెరువు: మండలంలోని అచ్చామియాపల్లిలో అచ్చామియా స్వామి ఉరుసు ఆదివారం ఘనంగా జరిగింది. శనివారం రాత్రి గంధం ఊరేగించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. ఉరుసు సందర్భంగా దర్గాను రంగు రంగుల విద్యుద్దీపాలతో సుందరీకరించారు. పక్కీర్లు డక్కీ వాయిద్యాలతో భక్తి గీతాలు ఆలపిస్తూ ఆకట్టుకున్నారు. ఉరుసును తిలకించేందుకు గోరంట్ల, నల్లమాడ, పుట్టపర్తి, బుక్కపట్నం, పెనుకొండ, అమడగూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కర్ణాటక బాగేపల్లి, బిళ్లూరు, చేలూరు చిక్‌బళ్ళాపూర్ ప్రాంతాల నుంచి ముస్లీంలు, ముతవల్లీ పాల్గొన్నారు. రాత్రి నిర్వహించిన ఖవ్వాలీ ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ సభ్యుడు కుర్లి దామోదర్‌రెడ్డి, మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు నిషార్ అహమ్మద్, సర్పంచ్ జగన్‌మోహన్ చౌదరి,అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మెన్ లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి పూజలు చేసి చాదర్ సమర్పించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


రామకృష్ణయాదవ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్: మున్సిపాలిటీలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, బాబా లర్నింగ్ పాఠశాల నిర్వాహకుడు దస్తగిరి శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దస్తగిరి మృతదేహానికి పూలమాల వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు చెరువుభాస్కర్‌రెడ్డి, పవన్‌కుమార్, సూర్యాగౌడ్, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు పార్థసారధిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సోముశేఖర్ రెడ్డి, బాబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతి నిలయం: పుట్టపర్తి నగర పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లికి చెందిన విశ్రాంత హెచ్ఎం, బాబాలర్నింగ్ సెంటర్ వ్యవస్థాపకుడు దస్తగిరి మృతదేహానికి తిరుపతి కలెక్టర్ రమణారెడ్డి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. కార్యక్రమంలో టీడీడీ జేఈఓ ఐఏఎస్ అధికారి వీరబ్రహ్మం, సీఎంఓ ప్రత్యేకాధికారి డాక్టర్.హరికృష్ణ పాల్గొన్నారు.

విశ్రాంత ఫారెస్ట్ గార్డ్ మృతి

పుట్టపర్తి అర్బన్: మండలంలోని బొంతలపల్లికి చెందిన విశ్రాంత ఫారెస్ట్ గార్డ్ రామకృష్ణ యాదవ్ (63) మృతి చెందారు. ఎటువంటి రవాణా సౌకర్యం లేని మారుమూల అటవీ గ్రామంలో పుట్టి ఫారెస్ట్ గార్డ్‌గా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పని చేశారు. పదవీ విరమణ తరువాత గ్రామంలో ఉంటూ పలు ప్రజా ఉపయోగకరమైన పనులు చేపట్టారు. సుమారు రూ.30 లక్షలతో గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించి ఇటీవల ప్రారంభించారు. పలు పౌరాణిక నాటకాల్లో నటించి, రాష్ట్రస్థాయిలో ప్రశంసలు పొందారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

నివాళులర్పించిన ఎమ్మెల్యే..

రామకృష్ణ యాదవ్ మృతి విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బొంతలపల్లికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, ఎంపీటీసీ కుళ్లాయప్ప, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

100 మందికి కంటి పరీక్షలు

ధర్మవరం అర్బన్: పేదలకు సేవలందించడమే యువర్స్ ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్నూలుకు చెందిన చక్ర ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి దాసెట్టి ఓబులమ్మ జ్ఞాపకార్థం భర్త నారాయణస్వామి, కుమారుడు సుబ్రమణ్యం దాతలుగా వ్యవహరించారు. ఈ శిబిరంలో కంటిచూపు తగ్గిన 100 మందికి కంటి వైద్యులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 50 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ కార్యదర్శి సుంకు సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ, క్యాంప్ చైర్మన్ చాంద్‌బాషా, సభ్యులు ప్రభాకర్, రమేష్‌బాబు, కుమారస్వామి, శ్రీనివాసులు, పీఆర్‌ఓ జయరాం పాల్గొన్నారు.

పరామర్శ

ప్రశాంతి నిలయం: ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్.హరికృష్ణ తండ్రి మల్లిరెడ్డి శనివారం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన సతీమణి వైఎస్ భారతమ్మ ఆదివారం ఉదయం స్వగ్రామంలో ఉన్న డాక్టర్.హరికృష్ణను ఫోన్‌లో పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే సీఎం జగన్ తల్లి వైఎస్ విజయమ్మ కూడా డాక్టర్.హరికృష్ణను ఫోన్‌లో పరామర్శించారు.

రంగేపల్లి రైల్వే స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం


ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వెంకారెడ్డి

సోమందేపల్లి: కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పెనుకొండ మండలం సుద్దబట్లపల్లి గ్రామానికి చెందిన వెంకారెడ్డి అనే వ్యక్తి ఇటీవల కాలంలో పక్షవాతానికి గురయ్యాడు. తరుచూ అనారోగ్యం పాలవుతుండటంతో జీవితంపై విరక్తి చెందిన వెంకారెడ్డి ఆదివారం రంగేపల్లి రైల్వేస్టేషన్ వద్దకు చేరుకున్నాడు. బెంగళూరు వైపు వెళ్లే ఓ రైలు కింద పడటానికి ట్రాక్‌పైకు రాగా రైల్వే సిబ్బంది గమనించి అతన్ని పట్టుకున్నారు. అనంతరం భార్య పాపమ్మకు సమాచారం అందించారు. అతని కుమారులు రంగేపల్లి రైల్వేస్టేషన్ వద్దకు చేరుకొని తమ స్వగ్రామానికి తీసుకువెళ్లారు.

వీరప్పకు సన్మానం

బత్తలపల్లి: బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ, ఆపదలో అవసరమైన వారికి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న చెడిపోతుల వీరప్పను ఛేంజ్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం రాయదుర్గం మండలం, గొల్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో అంబేడ్కర్ రక్తదాత డైరెక్టర్ మురళి, జిల్లా అధ్యక్షుడు జీబీ ఉల్లాషేక్ చేతుల మీదుగా అనంతపురం శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి మెమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలసేమియా రోగులకు వీరప్ప రక్తదానం చేయడం హర్షణీయమన్నారు.

- ఆత్మీయ సమ్మేళనం


సమావేశమైన పూర్వ విద్యార్థులు

ముదిగుబ్బ: మండల పరిధిలోని ఎనుములవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992–93 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 30 సంవత్సరాల తరువాత స్నేహితులంతా ఒక చోట చేరడంతో సందడి నెలకొంది. అప్పట్లో పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు గత తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమావేశానికి కృషి చేసిన శ్రీనివాసరెడ్డి, గంగాధర్, నరసింహారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డిని అభినందించారు.